క్లుప్తంగా

కంప్యూటర్ పరిజ్ఞానంతో అవకాశాలు

కళ్యాణదుర్గం: కంప్యూటర్ పరిజ్ఞానంతో భవిష్యత్‌లో విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని అనంతపురం డిగ్రీ కళాశాల కంప్యూటర్ అధ్యాపకురాలు డాక్టర్ ప్రత్యూష అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య నాగిరెడ్డి అధ్యక్షతన 'ఇంటర్నెట్ ఆఫ్ ది థింగ్స్' అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నెట్ ఆధారంగా పనిచేసే వివిధ రకాలైన డివైజ్‌లను ఏ విధంగా నియంత్రించుకోవాలి..? వాటిలో ఉపయోగించే సెన్సార్లు..? ప్రొటోకాల్స్ తదితర అంశాలపై క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌తో పాటు వెబ్ అప్లికేషన్ ప్రోగ్రాంలు నేర్చుకుంటే ఎక్కడైనా రాణించవచ్చని కంప్యూటర్ అధ్యాపకులు సుధాకర్ తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రత్యూషను అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జీఎల్ఎస్ ప్రసాద్, రుక్మిణీభాయి, బీకే గణేష్‌రావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బ్రహ్మసముద్రం: మండలంలోని పాలవెంకటాపురంలో మంత్రి ఉషశ్రీచరణ్ శుక్రవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారని ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కూడేరు: మండలంలోని కొర్రకోడులో శుక్రవారం ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నటు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి గురువారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

నేడు మంత్రి పర్యటన

కుందుర్పి: మంత్రి ఉషశ్రీ చరణ్ కుందుర్పిలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి తెలిపారు. అలాగే ఎస్.మల్లాపురం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారన్నారు.

రక్తహీనతను అధిగమించాలి

కళ్యాణదుర్గం రూరల్: బాలికలు రక్తహీనత అధిగమించాలని ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ సూచించారు. మండలంలోని బోరంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఏఎన్ఎం సరోజ, ఆశాకార్యకర్త భాగ్యమ్మ, ఉపాధ్యాయులు 1-8వ తరగతి విద్యార్థినులకు మాత్రలు తినిపించి రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయండి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ

కళ్యాణదుర్గం రూరల్: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ సూచించారు. మండలంలోని చాపిరి గ్రామంలో గురువారం సర్పంచ్ హనుమంతప్ప, కార్యదర్శి బొజ్జన్నతో కలిసి ఆయన అభివృద్ధి పనులను పరిశీలించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కింద రూ.20 లక్షలు మంజూరు కాగా ఐదు పనులను గుర్తించామని కార్యదర్శి తెలిపారు. రెండు సీసీ రోడ్లు, రెండు చోట్ల విద్యుత్ పనులు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం నివేదికలు సిద్ధం చేయగా సీసీ రోడ్డు పనుల ప్రారంభాన్ని వారు పరిశీలించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



పశువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీలు

బెళుగుప్ప: పశువులకు సంబంధించిన గర్భకోశ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కళ్యాణదుర్గం వెటర్నరీ ఏడీ శ్రీనివాసగుప్తా, శింగనమల ఏడీ గైనకాలజిస్టు పద్మానాభం సూచించారు. గురువారం మండలంలోని గంగవరం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువుల గర్భకోశవ్యాధి చికిత్స శిబిరంలో ఏడీలు పాల్గొన్నారు. గ్రామంలోని 74 ఆవులకు, 18 గేదెలకు పరీక్షలు నిర్వహించారు. రైతులకు వీర్ బ్యాక్, ఇంటాస్, ఎంఎస్‌డీ కంపెనీల ప్రతినిధులతో కలసి ఉచితంగా మందులను అందించారు. అనంతరం సర్పంచ్ రోజా, ఎంపీటీసీ ప్రసాద్‌తో కలసి రైతులకు పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా దూడలు, చూడి పశువులు, పాడి పశువులకు యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి







శెట్టూరు: మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్, **కూడేరు:** సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు, మాజీ ఎమ్మెల్యే విశ్వ, **బొమ్మనహాళ్:** పింఛన్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- పండుగలా పింఛన్ పెంపు ఉత్సవాలు

శెట్టూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ పెంపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 219 మందికి కొత్త పింఛన్లు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో 98.05 శాతం నెరవేర్చి ఆదర్శంగా నిలిచారన్నారు. 15 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించి ప్రజలకు ఏం చేశానో చెప్పుకోలేని చంద్రబాబు, జగనన్న గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వైఎస్సార్‌సీపీని విమర్శించే పనితప్ప ప్రజలకు మంచి చేద్దామనే ఆలోచన చంద్రబాబుకు లేదన్నారు. గతంలో ప్రజలకు పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు ఆమోదించాల్సి ఉండేదని, నేడు అర్హులందరికీ వలంటీర్ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. చంద్రబాబుకు కుర్చీ మీద ఉన్న మోజు ప్రజాసంక్షేమంపై లేదన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలోని రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అహుడా కింద అర్హతగల ప్రతి కుటుంబానికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్‌లు పెరుగు తిమ్మరాజు, పాలయ్య, గంగన్న, గొర్ల గంగాధర, ఈరన్న, నాగరాజు, వెంకటేశులు, వన్నూరుస్వామి, ఎంపీటీసీలు నరసింహులు, ప్రహ్లాద, మండల నాయకులు హరినాథరెడ్డి , బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, శ్యామ్, ఇంచార్జ్ ఎండీఓ గంగావతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కూడేరు: మండలానికి నూతనంగా 196 పింఛన్లు మంజూరు కాగా కొర్రకోడులో నగదు పంపిణీని అధికారులు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విడతల వారిగా పింఛన్ నగదును పెంచుతూ ఇచ్చిన మాటలను సీఎం జగన్ నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్సార్ పింఛన్ పథకం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొండంత అండగా నిలుస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యేతో కలసి లబ్ధిదారులు కృతజ్ఞతగా సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సీఎం మేలును ఎప్పటికీ మరువమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంకే బాషా, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన ఖర్మ చంద్రబాబు

బొమ్మనహాళ్/కణేకల్లు: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఖర్మలా దాపురించారని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన బొమ్మనహాళ్, డీహీరేహాళ్, కణేకల్లు మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. విప్ మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సీఎం జగన్నన పాలనలో అవ్వాతాతలు హాయిగా ఇంటి వద్దే ప్రతి నెలా పింఛన్ అందుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు టీడీపీ పాలనలో పచ్చ చొక్కాలకే పథకాలు కట్టబెట్టి కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ చేశారని విమర్శించారు. సీఎం జగనన్న పాలనలో అవినీతిరహిత సంక్షేమం, అభివృద్ధి చూసి మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు ఓర్వలేక పనిగట్టుకుని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును, మురికి కాలువను శాశ్వతంగా ఇంటికి పంపడం ఖాయమన్నారు. కందుకూరు సభలో ఎనిమిది మందిని, గుంటూరు సభలో మరో ముగ్గురిని బలితీసుకున ఘనుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే మన భవిష్యత్ మనం నాశనం చేసుకున్నట్లేనన్నారు. రాష్ట్రంలో తుప్పు, పప్పు, ఇక్కడ మురికి కాలువలకు రాజకీయ భవిష్యత్తు లేదని, అందుకే ఫ్రస్టేషన్‌తో తామింకా బతికున్నామని చెప్పుకునేందుకు దుష్ప్రచారాలు చేస్తున్నారంటూ కాపు మండిపడ్డారు. డీహీరేహాళ్‌లో మార్కెట్ యార్డు చైర్మన్ భోజరాజు నాయక్, ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనా భాను, వైస్ ఎంపీపీ బళ్లారి లింగప్ప, మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ సుబ్రమణ్యం ప్రసాద్, ఎంఈఓ తిమ్మప్ప, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ షకీలాబేగం, వైస్ ఎంపీపీలు రమేష్, మనోహర్‌శెట్టి, కో ఆప్షన్ మెంబర్ మాబుసాబ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. కణేకల్లులో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ డి.పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతి, తహసీల్దార్ రజాక్‌వలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న, వైస్ సర్పంచు పెద్దదేవర నబీషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, పట్టణ కన్వీనర్లు ఆలూరు చిక్కణ్ణ, టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, సర్పంచులు పాల్గొన్నారు.

సీఎం జగన్ నూరేళ్లు చల్లగా ఉండాలి



కళ్యాణదుర్గం: కూలీలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



కణేకల్లు: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి



కూడేరు: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

కళ్యాణదుర్గం: 'జగన్ బాబు ముఖ్యమంత్రి అయ్యాక....మాకు ఒక అన్నలా...ఒక తమ్ముడిలా మా కుటుంబాల్లో ఆర్థికంగా ఆదుకుంటున్నారు. అమ్మఒడి, చేయూత, భరోసా, సున్నావడ్డీ పథకాలతో మా ఇళ్లకు డబ్బులు ఇస్తూ నేరుగా మా అకౌంట్లోకే వేస్తున్నారు. గతంలో మా లాంటి పేదల గురించి పట్టించుకున్న వారు ఎవరూ లేరు...మా లాంటి పేదలకు అన్ని పథకాలు అందిస్తున్న సీఎం జగనన్న.. మంత్రిగా మీరు నూరేళ్లు చల్లగా ఉండాలమ్మా...' అంటూ మహిళా కూలీలు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ వద్ద తెలిపారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్దిలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్ సురేష్, అర్చన, అక్కమాంబ అలయ కమిటీ చైర్మన్ కిరీటి యాదవ్, మండల మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, స్థానిక నాయకుడు గోపాల్, సచివాలయ కన్వీనర్ మంజు, నందీష్, రామకృష్ణ, వన్నూరుస్వామి, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: ప్రజా సమస్యల పరిష్కారమే.. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. గురువారం బ్రహ్మసముద్రం మండలంలోని ఎర్రకొండాపురం, మామడూరు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అనంతరం ఎర్రకొండాపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర రెడ్డి, అయ్యన్న, లక్ష్మీ ప్రసాద్, ముక్కన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుస్తాం

కణేకల్లు: అహర్నిశలు మా మేలు కోసం పరితపించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తామని వృద్ధులు, డ్వాక్రా మహిళలు, వితంతువులు కాపు రామచంద్రారెడ్డికి భరోసా ఇచ్చారు. కణేకల్లు గ్రామ సచివాలయం-3 పరిధిలోని బస్టాండ్ కొట్టాల, బండియమూల కాలనీల్లో గురువారం కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, జెడ్పీటీసీ డి.పద్మావతి తో కలసి విప్ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సీఎం అయినప్పటి నుంచి తలుపు తట్టి పింఛన్ ఇచ్చి వెళుతున్నారని... పింఛన్ కోసం గంటల కొద్ది కష్టాలు పడే రోజులు పోయాయని వృద్ధులు ఆనందంతో చెప్పారు. విప్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పందికొక్కుల్లా దోచుకొని దున్నపోతుల్లా బలిసిపోయారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న, వైస్ సర్పంచు పెద్ద దేవర నబీసా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మాజీ వైస్ సర్పంచు పి.మాబుపీరా, ఎంపీటీసీ వన్నూరుషా, నాయకులు డాక్టర్ సోమన్న, నబీసా, నాగరాజు, అజ్మతుల్లా, హనుమంతరావు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, నేసే రఘు, జీలాన్, కెనిగుంట రామిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో లబ్ధి

కూడేరు: సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి చేకూరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కొర్రకోడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు తొలుత ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అలాగే వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధి గురించి బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన శని గ్రహణమని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతుంటే చంద్రబాబు అడ్డంకులు సృష్టిస్తూ పేదలకు మేలు జరగకుండా చేస్తున్నాడన్నారు. ఎల్లో మీడియా, సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను రెచ్చకొడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికలే బాబుకి చివరి ఎన్నికలు అవుతాయని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గంగాధర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్, నేతలు తుప్పటి హరీష్, నిర్మలమ్మ, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, ధనుంజయ్య, దేవేంద్ర, ధనుంజయ్య, ప్రభాకర్, చౌడప్ప, బచ్చలయ్య, వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

బొమ్మనహాళ్: పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తికి రూ. 80 వేల సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గాదిలింగ, ఎంపీటీసీ వంశీ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల వితరణ



కంపూటర్లను ప్రారంభిస్తున్న విప్ కాపు

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రూ.2 లక్షలు విలువ చేసే 5 కంప్యూటర్లు, ఒక కలర్ ప్రింటర్‌ను వితరణ చేశారు. విప్ కంప్యూటర్లను గురువారం ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ సాంకేతిక విద్యనందించేందుకు విద్యార్థుల ప్రయోజనం కోసం కంప్యూటర్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పరమేశ్వర, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ చిక్కణ్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

కణేకల్లు: మండలంలోని ఆదిగానిపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మెకానిక్ వెంకటేశులు కుటుంబసభ్యులను జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ గురువారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని కాపు భారతి భరోసా ఇచ్చారు.

కందిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

బెళుగుప్ప: కంది పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త చంద్రాయుడు సూచించారు .గురువారం మండలంలోని ఆవులెన్న గ్రామం వద్ద రైతు శ్రీరాములు సాగు చేసిన కంది పంటలో క్షేత్ర దినోత్సవాన్ని కేవీకే ప్రధాన శాస్త్రవేత్తలు, రైతులతో కలసి నిర్వహించారు. ఎల్ఆర్‌జీ రకం కందిసాగులో పూత, పింజ, కాయ దశలో చేపట్టాల్సిన పద్ధతులను వారు వివరించారు. కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, రామయ్య, యుగంధర్, హారిణి తదితరులు పాల్గొన్నారు.

ఆమిద్యాల పీఏసీఎస్ కమిటీ కొనసాగింపు

ఉరవకొండ రూరల్: మండల పరిధిలోని ఆమిద్యాల, కొకుంట్ల ఉమ్మడి పీఏసీఎస్ పాత కమిటీని యథావిధిగా కొనసాగిస్తూ అనంతపురం కార్పొరేటివ్ సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయం 2022 డిశంబర్ 30న ఉత్తర్వులు విడుదల చేసిందని చైర్మన్ బి.తేజోనాథ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీఏసీఎస్ కమిటీ చైర్మన్‌గా ఆమిద్యాల గ్రామానికి చెందిన బి.తేజోనాథ్, పర్సన్లుగా రాకెట్ల గ్రామానికి చెందిన వై.వి.శ్రీనివాసులు, కొకుంట్ల గ్రామానికి చెందిన కె.సిద్దారెడ్డి కొనసాగుతామన్నారు. మరోసారి అవకాశం కల్పించేందుకు కృషి చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి వి ద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శంకర్ రెడ్డి, ఉపసర్పంచు రామాంజనేయులు, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే రాగులపాడు గ్రామంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో కూడా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు.

బెస్త సంఘం మండల కమిటీ ఎంపిక

కూడేరు: బెస్త సంఘం మండల నూతన కమిటీ ఎంపిక గురువారం మరుట్లలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా మల్లికార్జున, గౌరవ అధ్యక్షుడుగా వెంకటరాముడు, ఉపాధ్యక్షుడుగా నారాయణస్వామి, సభ్యులుగా తిరుపాలు, గోపీ, నారాయణస్వామి ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, గౌరవ అధ్యక్షుడు గంపన్న, నాయకులు తిప్పయ్య, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బొమ్మనహాళ్: నూతన సంవత్సరం ఏపీటిఎఫ్(257) 2023 డైరీ, క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ తిమ్మప్ప, ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు చిదంబర మూర్తి, మండల అధ్యక్షుడు శ్రీవర్ధన్ ఆవిష్కరించారు. బొమ్మనహాళ్ కాంప్లెక్స్ చైర్మన్ రాజ్‌కుమార్, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నటరాజ్, ట్రెజరర్లు వీరేష్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గోపాల్‌కృష్ణ, నవీన్, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఈ-కేవైసీ

వజ్రకరూరు: వెంకటాంపల్లి పెద్దతండాకు చెందిన పలువురు విద్యార్థులు మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్నారు. గ్రామానికి చెందిన వలంటీర్ నాగరాజునాయక్ ఆయుష్మాన్ భారత్ సర్వేలో భాగంగా విద్యార్థుల వద్దకే వెళ్లి ఈ-కే వైసీ చేయించుకుంటున్నాడు. గురువారం మండలంలోని తట్రకల్లు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కొనకొండ్ల గ్రామంలోని ఎస్సీ హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులతో ఈ-కేవైసీ తీసుకున్నాడు. వలంటీర్ పనితీరుపై గ్రామస్తులు అభినందించారు.

కనుల పండువగా పల్లకీ ఉత్సవం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని షిరిడీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం స్వామి పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు అభిషేకం, అర్చనలు, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం చేపట్టారు.

క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

రాయదుర్గంటౌన్: క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడమే రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్(ఆర్‌వైఎస్ఎల్) ముఖ్య లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు, వైఎస్సార్ సీపీ యువనేత కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కళాశాల మైదానంలో ప్రారంభమైన ఆర్‌వైఎస్ఎల్ సంక్రాంతి క్రీడా పోటీల్లో భాగంగా గురువారం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయనతో పాటు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌వైఎస్ఎల్ పోటీలకు క్రీడాకారుల నుంచి వస్తున్న ఆదరణ మరువలేమన్నారు. అనంతరం నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా యర్రగుంట, గొల్లపల్లి మధ్య తొలి మ్యాచ్ జరిగింది. మొత్తం 24 టీమ్‌లు తలపడనున్నాయని, సంక్రాంతి రోజు ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీమ్ సభ్యులు ఓబ నాగరాజు, బషీర్, మురళి, నిజాముద్దీన్, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్లు నుంకేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

8న మైనార్టీల ఆత్మీయ సదస్సు



మాట్లాడుతున్న మైనార్టీ విభాగం నాయకులు

ఉరవకొండ: పట్టణంలోని పాత మార్కెట్ వద్ద ఉన్న జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఈ నెల 8న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మైనార్టీల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని వైఎస్సాఆర్‌సీపీ మైనార్టీ విభాగం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మన్ వడ్ల షేక్షావలి, మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఉరవకొండ నియోజకవర్గంలో మైనార్టీలకు మంచి పదవులు దక్కాయన్నారు. పట్టణంలో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించడానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఉరవకొండకు పీఏసీఎస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులతో పాటు తాజాగా పట్టణానికి చెందిన జీఎంఎస్ మీరంబాషాకు వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా అవకాశం కల్పించారన్నారు. దీనికి కృతజ్ఞతగా థ్యాంక్యూ సీఎం సార్ అన్న నినాదంతో ఆత్మీయ సభ ఏర్పాటు చేశామన్నారు. ఈసభకు మాజీ ఎమ్మెల్యే విశ్వ, యువనేత ప్రణయ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మున్నా, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు కాగజ్‌ఘర్ రిజ్వాన్ హాజరవుతారన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

కూడేరు: మండలంలోని కొర్రకోడులో గురువారం టీడీపీకి చెందిన పలు కుటుంబాలు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారిలో హుసేనప్ప, కుల్సిమ్ బీ, సిద్దమ్మ, దూదేకుల పక్రుద్దీన్, హుసేనమ్మ తదితరులున్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రాజశేఖర్, చంద్రశేఖర్, గంగాధర్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ వైద్యాధికారిగా మస్రత్‌జహ ఆలియాస్ సాక్షి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్‌వీఎస్ చౌదరి వద్ద ఆమె రిపోర్టు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.